శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పెద్ద ఎత్తున సర్వేపల్లి నియోజకవర్గంలో భూపట్టాలు పంపిణీ



**వెంకటాచలం జనవరి 26 ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఎవ్వరు పంపిణి చేయని విదంగా సర్వేపల్లి నియోజకవర్గంలో రైతులకు,పట్టాలు పంపిణి కార్యక్రమునకు శ్రీకారం చుట్టడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.వెంకటాచలంలోని ఎంపీడివో కార్యలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్ని జాతీయ జెండాను అవిష్కరించారు.మంత్రి కాకాణి మాట్లడుతూ ఎందరో మహనుభావులు త్యాగ ఫలితంగా 1947 ఆగస్టు 15 మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.రాజ్యాంగ ముసాయిదా కమిటి చెర్మన్‌గా డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగం లిఖంచబడి 1950 జనవరి 26న అమోదింపబడి అమల్లోకి వచ్చిందని దినిని పురష్కరించుకోని ప్రతి ఏటా జనవరి 26న రిపబ్లిక్‌డే జరుపుకుంటున్నట్లు చెప్పారు.రాజ్యంగ స్ఫూర్తితో అన్ని వర్గాలు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలను ప్రవేశెట్టిన జనరంజకపాలన సాగిస్తున్నారన్నారు.సుదీర్ఘ కాలంగా పెడింగ్‌లో ఉన్న అనేక సమస్యలను పరిష్కారా మార్గం చూపించనట్లు తెలిపారు.సర్వేపల్లి నియోజకవర్గంలో పారదర్శకంగా భూములను పంపిణి చేశామన్నారు.ఇప్పటి వరకు నియోజకవర్గంలో 8400 ఎకరాల భూములకు పట్టాలు పంపిణి చేశామన్నారు.త్వరలో 1600 ఎకరాల భూములకు పట్టాలు పంపిణి చేసేందుకు చర్యలు చేపట్టనట్లు తెలిపారు.ఎటువంటి హక్కులు లేకుండా సాగుచేసుకుంటున్న భూములను రైతులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పట్టాలు అందజేశామన్నారు.గతంలో ప్రభుత్వంలో పట్టాలు పంపిణి చేయడంతో అప్పటి పాలకులు వైఫల్యం చెందారని తమ ప్రభుత్వ హయంలో ఒక్క సెంటు భూమి సాగుచేస్తున్న రైతుకు హక్కు కల్పించామన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నెల్లూరు అర్బన్,జనవరి26,ప్రభాతవార్త** కలెక్టర్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఆధ్వర్యంలో తొలుత మహాత్మాగాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డిఆర్‌ఓ లవన్న,డిఆర్డిఏ పిడి సాంబశివరావు, ఏఓ షఫీ మాలిక్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## దేశ ప్రజల స్వేచ్ఛ సమానత్వానికి పెద్ద పీట



**నెల్లూరు రూరల్, జనవరి 26, ప్రభాతవార్త** నెల్లూరు వైసీపీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం లభించింది. అనంతరం మాట్లాడిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దేశ ప్రజల స్వేచ్ఛ సమానత్వానికి పెద్ద పీట వేస్తూ ఎందరో మేధావులు భారత రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. రాజ్యాంగం ప్రపంచంలో అతి పెద్ద రాజ్యాంగంగా గుర్తింపు పొంది ప్రజల జీవనానికి బాటలు వేసిందని అన్నారు. దేశ సమైక్యతకు రక్షణగా అందరం దేశ నాయకుల అడుగుల జాడల్లో నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ, మేయర్ పొట్లూరి స్రవంతి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా విఎస్‌యూలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వెంకటాచలం జనవరి 26 ప్రభాతవార్త** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకులు వీసి సుందరవల్లి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగాజాతీయ జెండాను అవిష్కరించారు.దేశ తోలి రాష్ట్రపతి డాక్టర్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జనవరి 26 1950 తుపాకుల వందనంతో జెండాను అవిష్కరించారు.విక్రమ సింహపురి విశ్వవిద్లాయం అకడమిక్ ఎక్సలెన్స్ పరిశోధన సమాజ నిశ్చితార్ధానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందాన్నారు.మన దేశానికి భవిష్యత్ నాయకులుగా మారడానికి సిద్దంగా ఉన్నారు.నేడు విక్రమ సింహపురి విశ్వవిద్యాలం 23 విబాగాలు మరియ పరిశోధన కార్యక్రమాలతో డైనామిక్ సంస్దగా నిలిచి నాక్ ఎ గ్రేడ్ సాదించడం జరిగిందన్నారు.ఈకార్యక్రములో రిజీస్ట్రార్ రామచంద్రారెడ్డి,విజయనంద్ తదితరులు పాల్గోన్నారు.

## మెరుగైన పౌరసేవలు అందించడమే లక్ష్యం



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి26,ప్రభాతవార్త** నెల్లూరునగరపాలక సంస్థ అన్ని విభాగాల సమన్వయంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా కృషి చేద్దామని కమిషనర్ వికాస్‌మర్మత్(ఐఏఎస్) ఆకాంక్షించారు.75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యాలయంలో జాతీయ జెండాను కమిషనర్ శుక్రవారం ఆవిష్కరించారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా మహాత్మాగాంధీ,అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజరి ఘటించారు.మున్సిపల్ పాఠశాలల ఎన్‌సిసి విద్యార్ధులు ప్రాంగణంలో ఘనంగా పెరేడ్ నిర్వహించారు.వారి నుంచి కమిషనర్ గౌరవ వందనం స్వీకరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగరపాలక సంస్ద గౌరవ మేయర్ స్రవంతి హాజరై జెండా వందనం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన జీవనాన్ని అందించడమే అవసరమైన ఉత్తమసేవలను అందించేందుకు నగరపాలక సంస్థలోని ప్రతి ఒక్క సిబ్బంది కృషి చేయాలని సూచించారు.ఎందరో మహానుభావుల క్రమశిక్షణతో సాధించిన స్వతంత్ర స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని విధుల్లో నిబద్ధత పాటించాలని కమిషనర్ ఆదేశించారు.అనంతరం నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి కమిషనర్,మేయర్‌ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.కార్యక్రమంలో భాగంగా దర్గామిట్ట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యం వీక్షకులను అలరించింది. ఉలవపాడు మండలం జడ్పీటీసీ సభ్యురాలు చెవూరు అరుణ,కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు,నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు,ఇండోర్,ఔట్‌డోర్ సిబ్బంది పాల్గొన్నారు.




## జిల్లా అభివృద్ధిలో పురోగమిస్తుంది



**నెల్లూరు అర్బన్,జనవరి26, ప్రభాతవార్త** ఎందరో మహానుభావుల పోరాట ఫలితంగా ఏర్పడిన గణతంత్ర భారతావనిలో ఆంధ్రప్రదేశ్ పున:నిర్మాణంలో భాగంగా నవరత్నాలు పధకాల ద్వారా నెల్లూరు జిల్లా అభివృద్ధిలో పురోగమిస్తుందని జిల్లా కలెక్టర్ యం,హరినారాయణన్ పేర్కొన్నారు.75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా,ఘనంగా జరిగాయి.పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జడ్పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ,శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణచక్రవర్తి,శాసనసభసభ్యులు ఆనం రామ్‌నారాయణ రెడ్డి,జిల్లా జడ్జి యామిని,జిల్ల ఎస్పీ తిరమలేశ్వర్‌రెడ్డి,జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్,నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్‌మర్మత్,కందుకూరు సబ్‌కలెక్టర్ విద్యాధరి,డిఆర్‌ఓ లవన్న,అన్నిశాఖల జిల్లా అధికారులు హాజరైయ్యారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన శకటాల ప్రదర్శనలో అటవీ,వ్యవసాయ,విద్యాశాఖ శకటాలు ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు తమ శాఖద్వారా జరిగిన అభివృద్ధిని తెలియజేస్తూ శకటాలను ప్రదర్శించారు.మున్సిపల్, ఐటీడీఏ,మెప్మా,వ్యవసాయ అనుబంధ రంగాలు,స్త్రీ శిశు సంక్షేమం, పంచాయతీరాజ్,వైద్య,ఆరోగ్య,జలవనరులు,విద్య,గృహ నిర్మాణశాఖలు ఎన్నికల అవగాహన శిభిరంతో కూడాన జాతీయ ఓటర్ల దినోత్సవ శకటం తదితర శకటాలు ప్రదర్శన శోభాయమానంగా జరిగింది.అడవిజంతువులతో సహా అడివిని నేరుగా తీసుకువచ్చినట్లు అందరినీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దిన అటవీశాఖ వారి శకటం మొదటిస్థానంలో నిలిచింది.ఓటర దినోత్సవ శకటం గృహనిర్మాణశాఖ వారి శకటాలకు కన్సిలేషన్ బహుమతులు లభించాయి.సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను ఆకట్టుకున్నాయి.మొదటగా వందనాలు వందనాలు వీరులారా అంటూ బుజబుజ నెల్లూరుకు చెందిన శేషు ఇంగ్లీష్‌మీడియం స్కూల్ విద్యార్థులు చేసిన నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది.తదుపరి జెడ్పిహెచ్ఎస్ దర్గామిట్ట స్కూల్ విద్యార్థులు చేసిన దేశభక్తి గీత నృత్యాలు స్వాతంత్ర పోరాట ఘట్టాలను కళ్లముందుంచారు.చివరగా అగ్నిమాపక శాఖ ద్వారా అగ్ని ప్రమాద సమయంలో తీసుకునే రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చేసిన ప్రయత్నం అహుతులను ఆలోచింప చేసింది.ఇళ్లలో గ్యాస్ సిలెండర్ లీకేజీతో మంటలు చెలరేగితే ఎలా ఆర్పివేయాలి ప్రత్యక్షంగా చూపడం,పాడుపడ్డ బావిలో పడిన పిల్లాడిని ఎలా రక్షించాలో చేసి చూపిన విధానం అందరినీ ఆకట్టుకుంది.చివరగా వివిధ శాఖల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు జిల్లా కలెక్టర్ అందజేశారు.అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ పరిశీలించారు.






## సభా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రులు

**నెల్లూరు జనవరి 26, ప్రభాతవార్త-వైద్యం** ఈనెల 28న నగరంలోని ఎస్వీజిఎస్ కళాశాలలో నిర్వహించనున్న రా కదలి రా బహిరంగసభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు వస్తున్న తరుణంలో ఆ ప్రాంగణ ఏర్పాట్లను టీడీపీ మాజీమంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, దొడ్డపనేని రాజానాయుడు, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడు, కాకర్ల తిరుమలనాయుడు, పనబాక కృష్ణయ్య, మామిడాల మధు, పనబాక భూలక్ష్మి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, అంచూరి శ్రీనివాసులునాయుడు మొయినుద్దీన్‌లతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రా కదలి రా బహిరంగసభను విజయవంత ం చేసేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు.



## ఆదాని కృష్ణపట్నం పోర్టులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ముత్తుకూరు,జనవరి26,ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టులో శుక్రవారం ఉదయం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా కృష్ణపట్నం పోర్టు సీఈవో జిజెరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగాలను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు.జనవరి 26 నుంచి మనభారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు.ప్రపంచంలో భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా గుర్తింపు పొందిన్నారు.అలాగే విభిన్న సాంస్కృతులు,భాషలు మన దేశ బలానికి నిదర్శనం అన్నారు.భారతదేశం అత్యంత నిర్ణయాత్మకమైన దేశంగా అభివృద్ధి పథంలో పయనిస్తున్న తరుణంలో దేశంపట్ల ఆదాని గ్రూప్ బాధ్యత మరింత సంతరించుకుందని ఈ సందర్భంగా ఆయనతెలిపారు.అలాగే ఆదాని కృష్ణపట్నం పోర్టు పరిసర ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగా మత్స్యకారులకు చేపలవేటకు అనువుగా నేలటూరు వద్ద 20కోట్లతో జెట్టి నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణకు కృషి చేసినందుకు ప్రతిష్టాత్మకమైన 2023గ్రీన్‌టెక్ అవార్డును ఆదాని కృష్ణపట్నం పోర్టు కైవశం చేసుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.దీనికి సహకరించిన పోరు ప్రతినిధులు,ఉద్యోగులు,ప్రజలు,పోలీసులకు,కోస్ట్‌కార్డు,నేవీ,ఏపీ మ్యారిటైమ్,మీడియాకకు ప్రభుత్వశాఖలకు ఆదాని పోర్టు తరుపున హృదయపూర్వక సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు.విధినిర్వహణలో ప్రతిభ చూపిన వారికి సీఈవో జిజెరావు జ్ఞాపికలను అందించారు.అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, జి.వేణు గోపాల్, మృత్యుంజయరామ్,వెంకటేష్ భాస్కరన్,రాజేష్‌రంజన్,వివిధవిభాగాల హెచ్‌ఓడిలు తదితరులు పాల్గొన్నారు.



## ముసునూరువారిపాలెంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

**ముత్తుకూరు, జనవరి26, ప్రభాతవార్త** ముసునూరువారిపాలెంలె బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మాజీమంత్రి చంద్రమోహన్‌రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని నెల్లూరు జిల్లాలో జరిగే పర్యటన విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,వెంకటాచలం అధ్యక్షులు రాజాయాదవ్,స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు డిఈసి కమిటి ఏర్పాటు

**నెల్లూరు,జనవరి26 ప్రభాతవార్త-విద్య** 2024లో నిర్వహించనున్న ఇంటర్ పబ్లిక్ ప్రాక్టికల్స్,పబ్లిక్ పరీక్షల నిర్వహణకు జిల్లా పరీక్షల కమిటి(డిఈసి)కమిటీని ఇంటర విద్యామండలి కార్యదర్శి ఆదేశాల మేరకు ఏర్పాటుచేయటం జరిగిందని, కమిటీ కన్వీనర్, జిల్లా ఇంటర్‌బోర్డు ప్రాంతీయపర్యవేక్షణ అధికారి డాక్టర్ ఏ.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌ఐఓ కార్యాలయంలో డిఈసీ కమిటి ప్రధమ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ కమిటీలో తాను కన్వీనర్‌గా, సభ్యులుగా మాజీ ఆర్‌ఐఓ ప్రస్తుత వెంకటాచలం జిజేసీ ప్రిన్సిపాల్ టి.వరప్రసాద్‌రావు, విడవలూరు జిజేసీప్రిన్సిపాల్ దీన్‌దయాల్, డికే జూనియర్ కళాశాల అధ్యాపకులు కొండయ్యలు నియమితులైయ్యారన్నారు. ఓకేషనల్ కు సంబందించి సబ్యులుగా ఆదినారాయాణరావును నియమించటం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ, మౌళిక వసతులు కల్పన, సిబ్బంది నియామకాలు వంటివాటిని ఈ కమిటి పర్యవేక్షించంటం జరుగుతుందన్నారు. అలాగే 2024లో పబ్లిక్ పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులు పరీక్షల ఫీజులను ఈనెల29వ తేదీ లోపు చెల్లించేందుకు బోర్డు మరోమారు అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సది న్వినియోగం చేసుకోవాలని సూచించారు. 28వ తేదీ లోపు పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థుల నామినీ రోల్స్‌లో తప్పులు ఉంటే సరిదిద్దుకునేందుకు అవకావం ఉందని కళాశాలల యజమానా ్యలకు సూచించారు. సిసి కెమోరాల పర్యవేక్షణలో , పూర్తి పారదర్శకంగా పరీక్షలను నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని, విద్యార్థులను మభ్యపెట్టే విధమైన మాటలను విద్యార్థులు అస్సలు నమ్మ ఒద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఆర్‌ఐఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సైదాపురం, జనవరి 26, ప్రభాతవార్త :** సైదాపురం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశానికి స్వాతంత్ర్యం అందించిన మహనీయుల త్యాగాలను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో పురుషోత్తం శివకుమార్, డిప్యూటీ తహశీల్దార్ అనురాధ, ఆర్ఐ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అభయం నిర్వాహకులు ఇవిఎస్ సేవలు నిరుపమానం



**కావలి, జనవరి 26 ప్రభాతవార్త :** అభయం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు యిలింద్ర వెంకటేశ్వర్లు(ఇవిఎస్), శ్రీవాణి దంపతులు చేస్తున్న సేవలు నిరుపమానమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రశంసించారు. రిపబ్లిక్‌డే వేడుకలను పురస్కరించుకొని అభయం, టీం సేవియర్స్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కావలి రెడ్‌క్రాస్‌లో నిర్వహించిన భారీ రక్తదాన శిబిరాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా రిపబ్లిక్‌డే వేడుకలను పురస్కరించుకుని అభయం స్వచ్ఛంద సేవా సంస్థ భారీ స్థాయిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారన్నారు. అంతేకాకుండా అంతిమ రథం, అన్నంబండి సేవలు ప్రత్యేకతను సంతరించుకున్నాయన్నారు. నేత్రదానం కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారన్నారు. యువ వ్యాపారస్తులు యిలింద్ర వెంకటేశ్వర్లు, మోహన్‌లు చేస్తున్న సేవలు చెప్పుకోతగ్గవన్నారు. టీం సేవియర్స్ నిర్వాహకుడు ప్రణీత్‌ను అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో 502 మంది రక్తదానం చేశారు. ఈ రక్తదానంలో పట్టణంలోని వ్యాపారస్తులు, యువకులు, విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతల్ని ప్రశంసించిన ఆర్డీవో, డిఎస్పీ.కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో రక్తదానం చేసిన రక్తదాతల్ని కావలి ఆర్డీవో శీనానాయక్, డిఎస్పీ వెంకట రమణలు ప్రశంసించారు. రక్తదాన శిబిరాలను నిర్వహించిన నిర్వాహకుల్ని అభినందించారు. కావలిలో తరచుగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం ఎంతైనా అభినందనీయమన్నారు. అభయం, టీం సేవియర్స్ సంస్థలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని, ఆర్డీవో శీనానాయక్, డిఎస్పీ వెంకట రమణలను యిలింద్ర దంపతులు దుశ్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శీనానాయక్ రిపబ్లిక్ డే వేడుకల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రెడ్‌క్రాస్ బాధ్యులు డాకారపు రవిప్రకాష్, గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి, హరినారపరెడ్డి, స్వర్ణలత, కీర్తి, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, షాహుల్ హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అల్లూరు, జనవరి 26 ప్రభాతవార్త :** అల్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి రిపబ్లిక్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఎంపిడివో కార్యాలయంలో ఎండివో జ్యోతి, పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి, కమిషనర్ కార్యాలయం నందు కమిషనర్ ఫణికుమార్, డిఎస్ఆర్ ట్రస్ట్ నందు ట్రస్ట్ సభ్యుడు దశరధరామిరెడ్డి, మోపూరు శ్రీ చైతన్య కళాశాల నందు కరస్పాండెంట్ శివకుమార్,సిద్దార్ధ స్కూలు ఆవరణలో కరస్పాండెంట్ హనుమాచార్యులు, ఎంఇవోలు రవీంద్ర, సునీత, రామకృష్ణ కళాశాల నందు జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాలలో వైసిపి జిల్లా కమిటీ సభ్యులు నీలం సాయికుమార్, డిప్యూటీ తహశీల్దార్ విజయలక్ష్మి, ఆర్ఐ సుధీర్, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయులను స్మరించుకోవాలి

**వరికుంటపాడు,జనవరి26,ప్రభాతవార్త :** స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను ప్రతినిత్యం తప్పక స్మరించుకోవాలనీ ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి,డిప్యూటి తహశీల్ధార్ నర్సారెడ్డి లు అన్నారు.శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.విద్యార్థులకు,సిబ్బంది కి మిఠాయిలు పంచిపెట్టి వేడుకలను జరుపుకున్నారు తహశీల్ధార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్ధార్ నర్సారెడ్డి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తిరుపతయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ షావుద్దిన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.కాంచెరువు సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి నకీబ్ జిలానీ,జి.కొండారెడ్డిపల్లి సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్,తోటలచెరువుపల్లి సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి గడ్డం సంపూర్ణ,తూర్పు బోయమడుగుల సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి పుష్పలత,తిమ్మారెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి బద్దిపూడి హరి జాతీయపతాకాన్ని ఎగురవేశారు.

## మొక్కుబడిగా గణతంత్ర వేడుకలు

**వరికుంటపాడు,జనవరి26,ప్రభాతవార్త :** ఓ వైపు దేశ మంతా దేశభక్తితో త్రివర్ణ పతాకాలను చేతబూని వేడుకలను నిర్వహించుకుంటుంటే వరికుంటపాడు మండలంలో కొంత మంది ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో మొక్కుబడిగా గణతంత్ర వేడుకలను నిర్వహించడం విమర్శలకు దారితీస్తున్నాయి.స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు ఉన్నప్పటికి కింది స్థాయి ఉద్యోగులు నామ మాత్రంగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేసి చేతులు దులుపుకున్నారు.జాతీయ పతాకాన్ని కట్టే పోల్ కూడా చాలా దారుణంగా ఉండడం,త్రీవర్ణపతాకం కూడా ముడతలు కలిగి ఉండడంతో వైద్య చికిత్సలు కోసం వచ్చిన ప్రజలు వైద్య సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేశారు.అలాగే హౌసింగ్ కార్యాలయం,ఎవో కార్యాలయం,గ్రంధాలయం,బ్యాంకు,సొసైటి కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేయకపోవడం విశేషం.

## బిజెపి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**బుచ్చి జనవరి 26 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని బిజెపి కార్యలయంలో 75 వ గణంతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.జమండల పార్టీ అద్యక్షులు గండి రఘురామయ్య మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకొని వచ్చారని అన్నారు. అనంతరం సీనియర్ నాయకులు ఇనుగూరు బాలయ్య మాట్లాడుతు 500 వందల సంవత్సరాల హిందూవుల కల రామమందిరం నెరవేర్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడీకే దక్కిందని అన్నారు. అనంతరం బిజెపి జిల్లా నాయకులు గంజాం పెంచలప్రసాద్ మాట్లాడుతు జనవరి 26 రాజ్యాంగం అమలు లోనికి వచ్చిన రోజు అని ఈరోజు ఎంతో మంచి రోజు అని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 1950లో జనవరి 26న రాజ్యాంగాన్ని రచించి అమలులోకి తెచ్చిన రోజు అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.వి కృష్ణారెడ్డి,పలువురు బిజెపినాయకులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను నేటి తరం గుర్తించాలి



**సైదాపురం, జనవరి 26, ప్రభాతవార్త :** భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహనీయులు త్యాగం చేశారని, నేటి తరం యువత గుర్తించి వారి అడుగు జాడల్లో నడవాలని సైదాపురం ఎస్సై చల్లా వాసు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించి విద్యార్థులతో కలిసి ఎస్సై చల్లా వాసు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## గ్రామ సభకు సర్పంచ్ ఆహ్వానం ఉండదా ?



**వరికుంటపాడు,జనవరి26,ప్రభాతవార్త :** ఉపాధి హామి పథకంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం మండలంలోని టి.కొండారెడ్డిపల్లి లో గత మూడు రోజులుగా తనిఖీలు తూతూ మంత్రంగా నిర్వహించారనీ,కనీసం సమాచారం కూడా సర్పంచ్ కు తెలుపకుండానే గ్రామ సభను నిర్వహించడంపై సర్పంచ్ యేనుగు వెంకటేశ్వర్లు రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఆయన శుక్రవారం ప్రభాత వార్త తో మాట్లాడుతూ గ్రామంలో జరిగిన సామాజిక తనీఖీ లో డిఆర్‌పి తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తు ,ఇంటింటా తిరగకుండానే తిరిగినట్లు చెప్పడమే కాకుండా ,సర్పంచ్ పదవికి కూడా గౌరవం ఇవ్వకుండానే గ్రామంలో కూలీలు లేకుండానే గ్రామ సభను నిర్వహించారనీ,తమ పదవులకు మర్యాద లేనప్పుడు మాకు ఇంకా పదవులు ఎందుకంటూ ఆవేదన చెందుతున్నారు.గతంలో కూడా ఆ పంచాయతీలో జరిగిన ఆడిట్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే ,అవినీతికి అధికారులు కూడా వత్తాసు పలుకుతూ ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ సర్పంచ్,గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.డిఆర్‌పిని ఫోన్ లో వివరణ కోరగా ఆడిట్ ప్రారంభమైనప్పుడు సర్పంచ్‌కు తెలిపాము,అలాగే గ్రామ సభ విషయం సైతం తెలియజేశామన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి



**బుచ్చి జనవరి 26 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని ఖాజగనర్‌లో వున్న ఉర్దూస్కూల్‌లో 7 వవార్డు కౌన్సిలర్ షేక్ .షకిలా బేగం ,కో -ఆప్షన్ మెంబర్ షేక్ .షకిలా బేగం విద్యార్ధులకు ట్యాబ్‌లు పంపిణి చేశారు. ముందుగా మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతు జనవరి 26 అంటే రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి అందరికి సమానమైన న్యాయం,స్వేచ్ఛ, స్వాతంత్రాలు కల్పించారని అటు వంటి మహనీయులను ఆదర్శ ంగా తీసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్ద పీట వేసి పాఠశాలలో ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టారని, విద్యార్దులలో నైపుణ్యతను పెంచేందుకు ట్యాబ్‌లు పంపీ ణి చేశారని ఆమె పేర్కున్నారు.అలాగే కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, చైర్‌ప ర్సన్ మోర్ల సుప్రజ ఉర్దూ స్కూల్ అభివృద్దికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆమె కొని యాడారు.ఈకార్యక్రమంలో డాక్టర్ అల్లాబక్ష్, బాబు, పాఠశాల కమీటి వైస్ ప్రెసిడెంట్ జి.లలిత మ్మ , ప్రధానోపాధ్యాయులు టి .మస్తానయ్య, ఉపాధ్యాయులు కెవి కృష్ణయ్య, ఎస్.రాజ్యలక్ష్మి, ఎస్.ఫైరో జ్‌బేగం, ఎస్‌డి సాజిద్‌బేగం, ఇవి ఆసియాబేగం, వాలింటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మనుబోలు, జనవరి 26, ప్రభాతవార్త :** స్థానిక రెవెన్యూ కార్యాలయం, మండల ప్రజాపరిషత్, పోలీసు స్టేషన్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ఐకేపీ కార్యాలయం, ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, సచివాలయం, పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కృష్ణయ్య, డీటీ శ్రీకాంత్, ఆర్ఐ శివ, వీఆర్వోలు నాగార్జునరెడ్డి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గుండాల వజ్రమ్మ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుంధతి వాడ ఎలిమెంటరీ స్కూల్ ఆధ్వర్యంలో జెండా పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తిక్కవరపు వెంకటరమణారెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్, ఎంఈఓలు శేషాద్రి వాసు, రమేష్, ఏవో రవికుమార్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఆచం అరుణకుమార్‌లు పాల్గొన్నారు. అలాగే పోలీసు స్టేషన్ వద్ద ఎస్సై అజయ్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఎస్సై అజయ్‌కుమార్ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ జెండా పండుగలో ఏడబ్ల్యూ హెచ్ఎం ఎం.మాధవిలత తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐకేపీ కార్యాలయం ముందు సంఘబంధం అధ్యక్షురాలు తాండ్ర నాగమణి సమక్షంలో ఏపీఎం వనజాక్షి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీఓఏ సునీత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ మెడికల్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుక



**నెల్లూరు జనవరి 26, ప్రభాతవార్త-వైద్యం :** నారాయణ మెడికల్ కాలేజీలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వందేమాతరం గీతంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్ర, భారత రాజ్యాంగం గురించి ప్రసంగించాడు. సంస్థలను నిర్మించడంలో ఉద్యగులందరూప బాధ్యతతో తమ విధులను నిర్వర్తించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో మెడికల్, డెంటల్, ఫిజియోథెరపీ, నర్సింగ్, అలైడ్‌హెల్త్‌సైన్సెస్, సెక్యూరిటీ, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్‌లో గణతంత్ర దినోత్సవ వేడుక

**నెల్లూరు జనవరి 26, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లాశాఖలో రెడ్‌క్రాస్ కోశాధికారి పి సురేష్‌కుమార్‌జైన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజేంద్రప్రసాద్, ఎంఎస్ఆర్ స్పాస్టిక్ సెంటర్ కన్వీనర్ ఎన్ బలరామయ్య, విశ్వం, ప్రిన్సిపల్ గురునాథం, స్పాస్టిక్ సెంటర్ సిబ్బంది, రెడ్‌క్రాస్ ఉద్యోగులు పాల్గొని జెండా వందనం చేశారు.

## నరేంద్ర మోడీ సారధ్యంలో భారతదేశం విజయపథంలో పయనిస్తోంది



**కావలి, జనవరి 26 ప్రభాతవార్త ;** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును దేశమంతా వేడుకల్ని ఘనంగా జరుపుకుంటున్నారని బిజెపి నేతలు తెలిపారు. స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల్ని స్మరించుకోవాలన్నారు. కావలి పట్టణ శివాజీ సెంటర్‌లో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గణతంత్ర వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో భారతదేశం అన్ని రంగాలలో విజయపథంలో పయనిస్తోందని తెలిపారు. భారత రాజ్యాంగానికి అనుగుణంగా అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సహ కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి నేతలు వింతా రంగారెడ్డి, పరుసు వెంకటేశ్వర్లు, మామిడి వెంకటేశ్వర్లు, కావలి అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, పసుపులేటి సుధాకర్,సుందరశెట్టి సుజి, కామినేని ఉదయలక్ష్మి, ఎస్.కె.మస్తాన్, తూమాటి తిరుపతిస్వామి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బొల్లినేని



**కలిగిరి,జనవరి26, ప్రభాతవార్త;**గణతంత్రదినోత్సవ వేడుకలు కలిగిరి మండలంలో వాడవాడలా నిర్వహిఒచారు. మండలంలోని అన్నిగ్రామపంచాయి తీకార్యాలయాల్లో జండావందనం గావించారు. యంపిడిఓ కార్యాలయంలో మండల అద్యక్షురాలు మెట్టుకూరి శిరీషారెగ్గా జండావందనంగావించారు.అనంతరం స్వాతంత్ర్యం అనంతరం జరిగిన సంఘటనలు జనవరి 26న వచ్చిన రిపబ్లికిడే విషయాలను విధ్యార్దులకు తెలియజేసి అందరికీ తీపి మిటాయిలు పంచి పెట్టారు. ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు ఆద్వర్యంలో టిడిపి కార్యాలయ ఆవరణంలోగణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి నియోజకవర్గనాయకులు కార్యకర్తలు తరలిరాగా దేశప్రగతి గురించి త్యాగధనులగురించి వారినే ప్రతిఒక్కరూ అదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## గీతాంజలిలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**గంగవరం(కోవూరు),జనవరి 26 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని పరిరక్షించాల్సిన బాధ్యత నేటియువతరంపై ఉందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులుసామాజిక బాధ్యతను పెంపొందించుకొని దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని దేశ సాంకేతిక శాస్త్ర ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ ప్రత్యేకంగా నిలించింది. అంతకముందు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ టీఎన్‌వీఎల్ఎన్ కుమార్, మెకానికల్ విభాగాధిపతి పి. కుమార్‌బాబు, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ,ఫిజికల్ డైరక్టర్ అశోక్‌కుమార్, వివిధ అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## సర్కిల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**కోవూరు,జనవరి 26ప్రభాతవార్త :** కోవూరులోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన దూశభక్తి గీతాలు ఎంతగానో అలరింపజేశాయి. అనంతరం కోవూరు సీఐ గణతంత్ర వేడుకల విశిష్టతను వివరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ హేమలత, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, హెడ్‌కానిస్టేబుళ్లు, పోలీసులు ఉన్నారు.

## ఘనంగా ఏపీఎన్‌జీఓస్ అసోసియేషన్ భవనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నెల్లూరు అర్బన్,జనవరి26,ప్రభాతవార్త :**నెల్లూరు జిల్లా ఏపీఎన్‌జీఓస్ అసోసియేషన్ భవనంలో ఏపీఎన్‌జీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యఓ కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు నాయుడు,వెంకటస్వామిల ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండా ఎగురవేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య హాజరై గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన విషయాలను గురించి ప్రసంగించారు.జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావుల ప్రాణత్యాగాలు చేసి మనకు స్వాతంత్ర్యం తెచ్చి పెట్టారని వారి ఆశయాలను మనమందరం ముందకు తీసుకుని వెళ్లాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఖాదర్‌వలీ,ఏఓ డాక్టర్ వెంకటేశ్వర్లు,ఇతర జిల్లా,నగర కార్యవర్గ సభ్యులు అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతో అందర్నీ ఆకట్టుకున్న డీఆర్‌డీఏ స్టాల్



**నెల్లూరు అర్బన్,జనవరి26,ప్రభాతవార్త :** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా పోలీస్,పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ అందర్నీ ఆకట్టుకున్నాయి.దీంట్లో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ,(డిఆర్‌డిఏ) వెలుగు ఏర్పాటు చేసిన స్టాల్ అందరికీ ప్రత్యేకంగా ఆకట్టుకుంది.ఈ స్టాల్ డిఆర్‌డీఏ ఆధ్వర్యంలో మంచి పౌష్టిక ఆహారం ఏర్పాటు చేయడంతో పాటు అద్భుతమైన రుచులతో మిల్లెట్స్,రాగి,జొన్న,కొర్రలు ఎన్నోరకాల పిండివంటలతో ఆకట్టుకున్నారు.మంచి పౌష్టికాహారంతో మిల్లెట్స్ ఉపయోగించి ఈ స్టాల్‌ని ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ పరిశీలించారు.

## రాజ్యాంగ నిర్మాతల కృషి మరువలేనిది



**నెల్లూరు అర్బన్,జనవరి26,ప్రభాతవార్త :** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వినియోగదారుల కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. రాజ్యాంగ నిర్మాతల కృషి మరువలేనిదని నెల్లూరు జిల్లా వినియోగదారుల కోర్టు జడ్జి జింకారెడ్డి శేఖర్ అన్నారు .వారి సమిష్టి విజ్ఞత నుంచి మార్గదర్శకత్వం లేకుండా ఈ పురోగతి సాధ్యం కాదన్నారు.75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రెడ్డి శేఖర్ నెల్లూరుజిల్లా వినియోగదారుల కోర్టులో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యురాలు బాలసుధ,ఏఓపి.కోటేశ్వరరావు,సీనియర్ అసిస్టెంట్ అమీర్‌జాన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 75 వ గణతంత్ర వేడుకలు



**బుచ్చి జనవరి 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం ఎంపి డిఒ కార్యాలయంలో 75 వ గణతంత్ర వేడుకలు ఘ నంగా నిర్వహిం చారు. ఎంపిడిఒ నరసింహ రావు, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు మువ్వన్నెల జెండా ను ఎగరు వేశారు.ఈ సందర్బంగా ఎంపి డిఒ మాట్లాడుతు జనవరి 26 అంటే జాతీ య పండుగ అని ఆయన అభి వర్ణించారు. 1950 జనవరి 26న రాజ్యాంగాం అమలు లోకి వచ్చిన రోజు అని ప్రతి ఒక్కరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని గుర్తుపెట్టుకోవాలని ,ఆయన ఆశయ సాధ నకు కృషి చేయాలని సూచించారు.ఎంఇఒ దిలీప్‌కుమార్, పలుశాఖల అధికారులు, విద్యార్థులు ,సిబ్బంది పాల్గోన్నారు.

**స్పెషల్ పంచాయితీ రాజ్ కార్యాలయంలో..**పంచాయితీ రాజ్ కార్యాలయంలో డిఇ సుధాకర్‌రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు.ఈ సందర్బంగా ఆయన గణతంత్రవేడుకల యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. నేటి తరం త్యాగమూర్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్తిటికి ఎదగాలని కోరారు.ఈకార్యక్రమంలో స్పెషల్ పంచాయితీ రాజ్ ఏఇ మల్లికార్జునరావు,సిబ్బంది ఉన్నారు.

## బోగోలులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బిట్రగుంట, జనవరి 26 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, ఎంపి డివో కార్యాలయంలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శేఖర్ బాబులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో, రైల్వే కార్యాలయాలలో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపిడివో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, పలువురు ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో 75 వగణతంత్ర వేడుకలు



**బుచ్చి జనవరి 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ కార్యాలయంలో 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మువ్వెన్నెల జెండాను ఎగురువేశారు.అనంతరం ఆమె మాట్లాడుతు జనవరి 26 అంటే రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని పేర్కున్నారు. 1950 జనవరి 26 రాజ్యాగం అమలులోకి వచ్చిన రోజు అని ఈరోజు జాతీయ పండుగ అని ఆమె తెలిపారు. ప్రపంచం లోకెల్లా అతి పెద్ద రాజ్యాంగం బారతరాజ్యాంగం అని ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరు డాక్టర్ బిఆర్ అంబే ద్కర్‌ని గుర్తుపెట్టుకొని ఆయన ఆశయాలకు అణుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు. కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,కౌన్సిలర్లు, అధికారులు, విద్యార్థులు పాల్గోన్నారు.

**తహసిల్దారు కార్యాలయంలో ..**తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారు సుధీర్ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఎందరో స్వాతంత్ర సమరయోదుల త్యాగఫలమే నేడు మనం అనుభవించే స్వేచ్ఛావాయువులు అని తెలిపారు. ప్రతి ఒక్కరు స్వాతంత్ర్య సమరయోధులను ఒక్కసారి గుర్తు చేసు కోవాలని అన్నారు.

**పోలీస్‌స్టేషన్‌లో** 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.సిఐ హైమారావు,ఎస్ఐ మహేంద్ర మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో పోలీసులే కాక విద్యార్థులు కూడా పాల్గోన్నారు. అనంతరం విద్యార్థులకు,సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు.

## పసుపులేటి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కావలి రూరల్, జనవరి 26 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు ముఖ్యఅతిధిగా పాల్గొని జాతీయ జెండాని ఆవిష్కరించారు. పసుపులేటి వెంకటేశ్వర్లు, టీం పసుపులేటి సభ్యులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు బహుమతులు ప్రదానం...** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ కొత్తసత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు పసుపులేటి వెంకటేశ్వర్లు బహుమతులు ప్రదానం చేశారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా



**కావలి రూరల్, జనవరి 26 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి,ఉపాధ్యక్షులు నాగార్జున,అధికార ప్రతినిధి రుషికేష్, పట్టణ యుత్ అధ్యక్షులు అజయ్, జనసేన నాయకులు బెల్లంకొండ మస్తాన్, మల్లి, శరణ్, తాశిప్, జానీ, జిలానీ, మురళి, మందా శ్రీను, యం.శ్రీను, హరి, కొండయ్య, మాల్యాద్రి, మనోహర్, రూరల్ మండల అధ్యక్షులు వెంకయ్య, రాజేష్, అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన బహుజన సేవా సమితి

**బుచ్చి జనవరి 26 ప్రభాతవార్త** రిపబ్లిక్ డే సందర్బంగా బుచ్చిరెడ్డిపాళెంలోని జొన్నవాడ రోడ్డు సెంటర్‌లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బుచ్చిరెడ్డిపాళెం బహుజనసేవాసమితి నాయకులు పూలమాలలు వేశారు.ఈ సందర్బంగా అధ్యక్షులు పాముల రాఘవయ్య, శరత్ లు మాట్లాడుతు 1950 జనవరి 26 భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని వారు తెలిపారు. రాజ్యాంగం సృష్టికర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. దళితులను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్లగలిగిని మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.వి రమణయ్య, భూపతి రఘునాదరావు, జల్లి వెంకటయ్య, ఎస్.కె.మున్నా, దువ్వూరు నరసింహులు, ఎల్లు దేవసహాయం, మేకల రమణయ్య, గంపా రామచంద్రయ్య, కాకి శ్రీనివాసులు, లాలం పెంచలయ్య, వన్నె సతీష్‌కుమార్, షేక్.గౌస్‌భాషా, పి.బాబు, తదితరులు పాల్గోన్నారు.

## సంయుక్త నృత్య కళానిలయంలో గణతంత్ర వేడుకలు



**కావలి రూరల్, జనవరి 26 ప్రభా తవార్త** సంయుక్త నృత్య కళాని ల యం నాట్య గురువు గంగపట్నం లిఖిత ఆధ్వర్యంలో కావలి వాయు నం దన ప్రెస్‌వీధిలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్బంగా వివిధ సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించా రు. విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు పి.ఎ స్.రాజు, ఎన్.చిట్టిబాబులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అద్భుతంగా నృత్య ప్రదర్శన చేసిన కెజిబివి పాఠశాల విద్యార్థులకు, ఎపిటిడబ్ల్యు పాఠశాల విద్యార్థులకు కోడూరు సుచిర్ పేరు మీద వారి తల్లి ఒట్టూరు చిత్రకల్పన ఒక్కో పాఠశాల విద్యార్థులకు 5 వేల రూపాయల చొప్పున మొత్తం పది వేల రూపాయలు బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమానికి సహాయం చేసిన దాతలు జి.కళ్యాణి, రోటరీ క్లబ్ అధ్యక్షులు దినేష్, కావలి ఫ్రూట్స్ అసోసియేషన్ అధ్యక్షులు దర్శిగుంట మహేంద్ర,వడ్డి వెంకటేష్, సంతోషం దంపతులు, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, డాక్టర్ బి.సతీష్, డాక్టర్ విజయ భా స్కర్, డాక్టర్ పి.శివప్రసాద్, డాన్సు మాస్టర్లు రసూల్, సరయు, మున్నా, కావలి డివిజన్ డాన్స్ మాస్టర్స్ అసోసియేట్ అధ్యక్షులు నటరాజ్ మాస్టర్, బుర్లా రఘుకుమార్‌రెడ్డి, యం.వి. ప్రసా దరావు, నేలటూరి శివప్రసాదరెడ్డి, షేక్ ఖాదర్‌బాషా, పి.వి.సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాలకొండకు కోటపాటి

**వలేటివారిపాలెం జనవరి 26, ప్రభాతవార్త** ప్రముఖ పారిశ్రామికవేత్త తెదేపా నాయకుడు కోటపాటి జనార్దన్ రావు శనివారం మాలకొండకు రానున్నారు. ప్రస్తుతం ఆయన రానున్న ఎన్నికల్లో కందుకూరు నియోజవర్గం నుంచి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసెందుకు అవకాశం కల్పించాలని తెదేపా అగ్రనేతలును కలిసి కోరుతున్నారు.ఈ మేరకు ఆయన ముమ్మర నియోజవర్గంలో ఈ మేరకు ముమ్మర ప్రచారం సాగుతుంది.ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ నేపద్యంలో ఆయన శనివారం శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామివారిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పాఠశాలలో ఘనంగా 75 గణతంత్ర వేడుకలు



**బుచ్చి జనవరి 26 ప్రభాతవార్త** రైన్‌బో ఇంగ్లీషు మీడియం హై స్కూల్‌లో 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ చిట్టిబాబు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర సమర యోధుల త్యాగాల గురించి వివరించారు. చిన్నారులు చేసిన నృత్యాలు,సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకర్షించాయి. విద్యార్థులకు లైన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ పైడారవి, కమీటి వారు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపీణి చేశారు.

**గ్లోబ్ స్కూల్‌లో..** బుచ్చిరెడ్డిపాళెం గ్లోబల్‌స్కూల్‌లో 75 వ స్వాతంత్ర్య దినత్సోవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీడా ప్రాంగణంలో కరస్పాండెంట్ గౌస్‌యామగ్దూమ్,ప్రిన్సిఫల్ జెండా వందనం చేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ స్వాతం త్ర్య సమరయోదుల త్యాగాల గురించి వివరించారు.ఈకార్యక్రమంలో విద్యార్థులు భారతదేశం పటం అత్యంత చక్కగా తీర్చిదిద్దారు ఇది చూపరులను ఆకట్టుకుంది.

**శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో...** శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 75 స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలు ఈదేశం,రాజ్యాం గం గురించి వివరించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమరవీరుల త్యాగ ఫలాల గురించి వివరించారు. విద్యార్థులుచేసిన నృత్యాలు,ప్రత్యేక విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగానిలిచాయి. కర స్పాండెంట్ ప్రతాప్‌రెడ్డి,డైరక్టర్ రామసుబ్బారెడ్డి ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గో న్నారు.

**విశ్వభారతీ స్కూల్‌లో** విశ్వభారతీ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో 75వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ మస్తానయ్య మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో...**శ్రీగోపాలకృష్ణయ్య ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 75 గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మువ్వన్నెల జెండాను ఎగురువేశారు.స్వాతంత్ర సమరయోధుల త్యాగాల గురించి కొనియాడారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపీణి చేశారు.

**ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో...** ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ మువ్వన్నెల జెండా ను ఎగురవేశారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.దేశభక్తి గీతాలు ఆలపించారు.విద్యార్థులకు మిఠాయిలు పంపీణి చేశారు.

**ఎక్స్‌లెన్స్ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో...**ఎక్స్‌లెన్స్ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ అయిబ్‌ఖాన్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

## జనవరి 26 జాతీయ పండుగ



**బుచ్చి జనవరి 26 ప్రభాతవార్త** జనవరి 26 జాతీయ పండుగ అని డాక్టర్ చీదరాల చెన్నయ్య కొనియాడా రు.నారాయణపురం (దక్షణ మిట్ట)లో ని పాఠశాలలో మువ్వన్నెల జెండాను ఎగుర వేసి జెండా వందనం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు డాక్టర్ బిఆర్ అంబద్కర్ రచించిన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26న అమలులోకి తెచ్చిన రోజు అని ఆయన స్పష్టం చేశారు.మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్తక రాజ్యాంగం అని తెలిపారు. నేటి తరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలతో ముందుకు వెళ్లిలని సూచించారు.ఈ సందర్బంగా ర్యాలీని నిర్వహించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పేరెంట్స్ కమీటి చైర్మన్ శీనయ్య, ఉపాధ్యాయులు కల్పన, యువకులు,పొదుపు మహిళలు,గ్రామస్తులు పాల్గోన్నారు.

## భారతదేశం స్వాతంత్ర్యంకోసం త్యాగాలు చేసిన నేతలను మరువరాదు



**కలిగిరి,జనవరి26, ప్రభాతవార్త;** ఈదేశం పరదేశపాలకులనుండి విడిపించేందుకు మన దేశ నాయకులు అవలంబించిన పోరాట పటిమను ప్రతిఒక్కరూ తెలుసుకో వాలని, మీరుకూడా వారి బాటలోనే పయనించి మీతల్లిదండ్రులకు, చదువుచెప్పిన ఉపాధ్యాయులకు, మీగ్రామాలకు తద్వారా ఈదేశానికి మంచి పేరు ప్రఖ్యా తులు సంపాదించాలని కలిగిలోని న్యూ ఇన్వెంట్ జీసెస్ స్కూల్ కరస్పాండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.గణతంత్రదినోత్స వదినోత్సవ వేడుకలు కలిగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు. ఈక్రమంలో కలిగిరిలోని న్యూ ఇన్వెంట్ జీసెస్ స్కూల్ విద్యార్థులు వివిద దేశనాయకుల వేషదారణలో కలిగిరి పురవీదుల్లో ర్యాలీనిర్వహించారు. కలిగిరిలోని బస్టాండు సెంటర్లో మానవ హారం నిర్వహించారు. అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో కరస్వాడెంట్‌మాట్లాడుతూ 1947లో స్వాతంత్ర్యం వచ్చినా పూర్తిస్వాతంత్ర్యం 1951జనవరి26నరావడం జరిగిందన్నారు.ఎందరోదేశనాయకుల పోరాట ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యన్ని కాపాడుకోవాల్సి న భావితరాలపై ఎంతైనా ఉందన్నారు.అనంతరం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తీపి మిటాయిలు అందజేశారు. ఈకార్యమ్రంలో ప్రిన్స్‌పాల్ చిరంజీవి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిండ్రులు పాల్గొన్నారు.

## ఎస్‌వి గ్రూప్ విద్యా సంస్థలో ఆవరణంలో గణతంత్ర వేడుకలు

**కొడవలూరు జనవరి 26 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, నార్తరాజుపాలెంలోని ఎస్‌వి గ్రూప్ విద్యా సంస్థ అవరణలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు క్రిడా విభాగం పర్యావేక్షణలో 75 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. అనిల్ కుమార్ పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో తొలితగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి. అనీల్‌కుమార్ చేతుల మీదగా జాతీయ పతాక అవిష్కరణ జరిగింది. ప్రన్సిపాల్ హజరతయ్య విద్యార్థులకు గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎస్వీ గ్రూప్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి. గుణశేఖర్ విద్యార్థులకు, అధ్యాపకులకు, సిబ్బందికి గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. రవికుమార్, ఫిజికల్ డైరెక్టర్ ఆర్. ప్రసాద్, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యునీట్ వాలంటీర్లు తదితరులు పాల్గోన్నారు.

## మండలంలో గణతంత్ర వేడుకలు



**కొడవలూరు జనవరి26 ప్రభాతవార్త** 75వ గణతంత్ర వేడుకలలో భాగంగా కొడవ లూరు మండలంలో తాహసీల్ధారు కార్యలయంలో రెప రెపలాడే మువన్నెల జాతీయ జెండా అవ్కిరణను ఇన్‌చార్జ్ తహసీల్ధారు మల్లికార్జున్ చేతుల మీదగా నిర్వహించనారు. అనంతరం జాతీయ జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, సీనియర్, జూనియర్ అసిస్టేంటు, ఏఎస్ఓ, సర్వేయర్, విఆర్ఓలు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు. మండలప్రజా పరిషత్ కార్యలయంలో రీపబ్లిక్ వేడుకలను ఎంపిడివో ఏఓ సురేష్ కుమార్ చేతుల మీదగా జెండాను ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎఇ.తాతారావు, ఆర్‌డబ్ల్యూ ఎఇ రమేష్ సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ కార్యాలయ సిబ్బంది తదితరు పాల్గోన్నారు. మండల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల ఎస్‌టి బాలురుల,కార్యాలయ సిబ్బంది మద్య ఆహ్లాదకరమైన, పండుగ వాతావరణంలో జాతీయ జెండా ఆవిష్కరణను ఎస్ఐ సుబ్బారావు చేతుల మీదగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రసాద్,ఏఎస్ఐ శ్రీనాథ్ సిబ్బంది సుధా, శ్రావణి తదితరులు పాల్గోన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**కోవూరు,జనవరి 26ప్రభా తవార్త :** కోవూరులోని ఎం పీడీవో కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రి వర్ణ పతాకాన్ని ఎంపీడీవో శ్రీ హరి ఎగురవేసి గౌరవ వంద నాన్ని స్వీకరించారు. ఈ సం దర్బంగా చిన్నారులు ఆలపిం చిన దేశభక్తి గీతాలు ప్రతి ఒక్కరినీ ఎంతగానో అలరించాయి. అనంతరం ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలతలు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు , సిబ్బంది ఉన్నారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**కోవూరు,జనవరి 26ప్రభాతవార్త :** కోవూరు మండలంలో శుక్రవారం 73వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు ఇలియాజ్ మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో శ్రీహరి,ఆర్‌డ బ్ల్యుఎస్ కార్యాలయంలో డీఈ లీలాప్రకాష్, వ్యవసాయశాఖ కార్యాలయంలో సహాయ వ్యవసాయ సం చాలకులు సుజాత, కోవూరు ఎస్ఈబీ కార్యాలయంలో సీఐ మధుసూదన్‌రెడ్డి, సంఘమిత్ర కార్యాలయంలో సీసీ వెంకటస్వామి, సబ్ రిజిస్టార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవోలు రహీమ్ , వై. చెంచులక్ష్మమ్మలుమువ్వెన్నల జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ 75 వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకొన్నామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు , సీనియర్ అసిస్టెంట్ సుధా,ఆర్ఐ రమణయ్య , సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి , తదితరులు మండలంలోని అన్ని గ్రామాల గ్రామరెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## నాడు-నేడుతో పాఠశాలల్లో ఊహించని అభివృద్ధి



**కోవూరు,జనవరి 26ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నాడు-నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఊహించని విధం గా అభివృద్ధి జరిగిందని ఎం పీటీసీ సభ్యులు విజయసే నా రెడ్డి తెలిపారు. కోవూరు మం డలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోదనతో పాటు జగనన్న గోరుముద్ద పథకం కింద బలవర్ధకమైన పౌష్టికాహారం సాంకేతికతను పెంపొందించేందుకు ట్యాబ్‌లు కూడా పంపిణీ చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. అనంతరం 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. వెంకటేశ్వర్లునాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఉత్తమ విద్యాశాఖాధికారిగా రాపూరు యంఇఓ శ్రీనివాసులు



**రాపూరు,జనవరి26ప్రభాతవార్త** జిల్లాలో ఉత్తమ మండల విద్యాశాఖాధికారిగా రాపూరు మండలానికి చెందిన మండల విద్యాశాఖాధికారిగుండవోలు శ్రీనివాసులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ హరినారాయణన్,జిల్లా విద్యాశాఖాదికారి గంగా భవాని చేతుల మీదుగా అవార్డును నెల్లూరులోని పోలీస్ ఫెరడ్ గ్రౌండ్‌లో అందుకున్నారు. మండలంలో విద్యాశాఖాదికారిగా సుధీర్ఘకాలం పనిచేస్తూ విద్యా అబివృద్ధికి కృషి చేసిన యంఇఓ శ్రీనివాసులకు అవార్డు రావడం పట్ల మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, ప్రవేటు పాఠశాల యాజమాన్యాలు, మండలంలోనివివిధ శాఖలకు చెందిన అధికారులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఆయనను ఘనంగా సత్కరించారు.

## శ్రీ పెనుశిలలక్ష్మీనరసింహ స్వామి అన్నదానానికి రూ.1,00,116

**పెంచలకోన(రాపూరు),జనవరి26ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి నిత్య అన్నదానానికి శుక్రవారం స్వామి వారి భక్తులు రూ.1,00,116 విరాళాన్ని అందజేశారు. తిరుపతి జిల్లా,గూడూరు వాస్తవ్యులు కీ.శే.రసపుత్ర భగీరధీభాయ్,పెంచలసింగ్ గార్ల జ్ఞాంకార్థం వారి కుమారుడు భవాని శంకర్ సింగ్,వారి ధర్మపత్ని జ్యోతీభాయ్‌లు స్వామి వారి అన్నదానానికి ఈ మొత్తాన్ని విరాళంగా ఆలయ ఇన్‌చార్జ్ ఎసి కె.జనార్ధన్ రెడ్డికిఅందజేశారు.స్వామి వారి అన్నదానానికి విరాళం అందజేసిన స్వామి వారి భక్తులకు ఆయన స్వామి వారి చిత్రపతం తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు.

## కేంద్ర ప్రభుత్వ పధకాలను ప్రజలకు తెలయచెప్పాలి



**తెగచర్ల(రాపూరు),జనవరి26ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రజలకు వి విధ పథకాల ద్వారా ప్రజలకు చేస్తున్న లబ్ధీని ప్రజలకు తెలియ చెప్పాలని, అధి కారులను వెంకటగిరి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్‌చార్జ్ ఎస్. ఎస్.ఆర్ నాయుడుకోరారు. శుక్రవారం రాపూరు మండలంలోని గోనుపల్లి,తెగచర్ల గ్రామలలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో ఆయన పాల్గోని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వివిధ పథకాలను వివరించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ముద్ర లోన్లు ద్వారా పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు సబ్సీడీతో రుణాలను ఇస్తున్నారని వాటీ ద్వారా లబ్ధీదారులు మేకలు,గోర్రెలు,నాటు కోళ్లు, పందులు పెంచుకోని అభివృద్ధి చెందాలని, అదేవిధంగా మన భారత ప్రధాని నరేంద్ర మోడి దేశంలోని పేద బడుగు,బలహీన వర్గాల మ హిళలు కట్టెలు పెట్టి వంట చేసుకుంటున్నందున వల్లవచ్చే పోగ ద్వారా మహిళలు,చిన్నపిల్లలు అనారోగ్య పాలు అవుతున్నరని గుర్తించి వారికి ఉజ్వల యోజన పథకం కింద పోగ రహిత దేశంగా మార్చలన్న సంక ల్పంతో మహిళలకు ఉజ్వల యోజన ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌లు, విశ్వకర్మయోజన,కిసాన్ సమ్మన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, వంటి అనేక పథకాలతో ప్రజలకు అనేక విధాలుగాలబ్ధీ చేకూర్చుతు న్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాల గూర్చి ప్రజలకు అర్ధమయ్యే లావి వరించాల్చిన అవసరం అధికారులపై వుందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన ప్రజలకు మోడీ క్యాలెండర్‌లు,సుపరిపాలన కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయా గ్రామ సర్పంచ్‌ల ఆధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలోరాపూరు మండల బిజేపి ఆధ్యక్షుడు దూడల పెంచలయ్య,పలువురు బిజేపి నా యకులు,కార్యకర్తలు మండలంలోని వివిధ శాఖల అధికారులు,ప్రజలు పాల్గోన్నారు.

## పంగిలిలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పంగిలి(రాపూరు),జనవరి26ప్రభా తవార్త** మండలంలోని పంగిలి గ్రామ సచివాలయంలో సర్పంచ్ కూకాటీ లక్ష్మీదేవమ్మ ఆధ్వర్యంలో 75వ గణ తంత్రదినోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సం దర్బంగా సచివా ల యం వద్ద బా రత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్,జాతిపిత మహాత్మా గాంధి, తెలుగురాష్టం కోసం అసు వులు బాసిన పోట్టి శ్రీరాములుచిత్రపతానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. అనంతరం సర్పంచ్ లక్ష్మీదేవమ్మ జాతియ జెండాను ఎగురువేసివందనం సమర్పించా రు.తదుపరి గ్రామంలోని పలు పాఠశాలలో ఆమె త్రివర్ణ జాతియ పతాకాన్ని ఎగురువేసిచిన్నారులకు చాక్ లెట్‌లు పంపిణీ చేశారు. పలువురు సచివాలయం సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వున్నారు.

## రాపూరులో ఘనంగా భారతదేశ గణతంత్ర వేడుకలు

**రాపూరు,జనవరి26ప్రభాతవార్త** భారతదేశ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం రాపూరులో ఘనంగా నిర్వహించారు.ఇందులో బాగంగా రాపూరు రెవెన్యూ కార్యలయంలో డిప్యూటీ తహశిల్దార్ సురేఖ, యంపీడీఓ కార్యలయంలో ఇన్‌చార్జ్‌యంపీడీఓ అప్పాజీ, రాపూరు పోలీస్ సర్కిల్ కార్యలయంలో సర్కిల్ ఇనస్పెక్టర్ మద్దిశెట్టి సుబ్రమణ్యం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మాల్యాద్రీ, వెలుగు కార్యలయంలో ఇన్‌చార్జ్ ఎపీయం మాధవి, ఐసిడిఎస్ కార్యలయంలో సిడిపిఓసునంద, స్టేట్ బ్యాంకు వద్ద మేనేజర్ సత్యనారాయణ, యంఇఓ కార్యలయంలో యంఇఓ 2 జిలానీ భాషా, మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఇందిర,రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సరస్వతి,అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు జాతియజెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. మండలకార్యలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా పరిషత్ ఉపాధ్యాక్షురాలు చిగురుపాటి ప్రసన్న, యంపీపీ కుమ్మరగుంట ప్రసన్న వైసిపి నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, జెసిఎస్ కన్వినర్ దందోలు నారాయణ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

**ఆస్మితా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో** ఆస్మీత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని రామిదేవిపల్లి యంపీపీ స్కూల్ పిల్లలకు ట్రస్ట్‌చైర్మన్ చింతగుంట అరుణమ్మ,అంకయ్యలు, పెన్నులు,పెన్సిల్లు ఆందజేసి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు.

## జడ్‌పీలో ఘనంగా 75వ గణతంత్రదినోత్సవ వేడుకలు

**నెల్లూరు అర్బన్,జనవరి26,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ,జిల్లా ప్రజా పరిషత్ సీఈవో బి.చిరంజీవితో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది.తొలుత కార్యాలయంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది.ఈసందర్భంగా చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ అందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దాదాపు రెండేళ్లపాటు 308మంది సభ్యులు విపులంగా చర్చించి,సవరణలు చేసి భారత రాజ్యాంగాన్ని తయారుచేశారు,అలా తయారైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే భారత గణతంత్ర దినం 1950 జనవరి 26. రాజ్యాంగం నిర్మించబడి,డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ మొట్టమొదటి రాష్ట్రపతిగా,భారతదేశం పూర్తి గణతంత్ర దేశంగాగా,ప్రజాప్రభుత్వంగా రూపుదిద్దుకుంది.గణతంత్ర రాజ్యం అంటే ప్రజలే ప్రభుత్వం,ప్రభుత్వమే ప్రజలు అని అర్థం.ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్స్యూమర్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా పాదర్తి బాలాజీ ఎంపిక




**నెల్లూరు,జనవరి26 ప్రభాత వార్త-విద్య** నెల్లూరు జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా నగ రానికి చెందిన పాదర్తి బాలాజీ ఎంపికైయ్యారు. పిపి కుంట లోని ఆంధ్రరాష్ట్ర 2వ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 75వ గణతం త్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రా ష్ట్ర కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్య క్ష,కార్యదర్శులు కుదారి తిరుపాలు,తెలికేపల్లి శేషయ్యలు ఈ మేరకు నియామక ప్రతాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఫోరం జిల్లా అధ్యక్షత బాధ్యతలతోపాటూ పాదర్తి బాలాజీకి రాష్ట్ర కమిటీలో ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా కూడా అవకాశం కల్పించటం జరిగిందన్నారు. అలాగే జిల్లా నిర్వహణ అధ్యక్షులుగా జాన్ మోసెస్, చైర్మన్‌గా నర్రా చెంచు నాయుడును, కార్యదర్శిగా పాదర్తి సాయిబాబాను ఎంపిక చేయటం జరిగిందన్నారు. వీరి నియాకయం తక్షణం అమలులో ఉంటుందని, జిల్లాలోని వినియోగదారులు ఎదుర్కొం టున్న సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ వారికి సేవ చేయ్యాలని కోరారు. జిల్లా నూతన అధ్యక్షులు పాదర్తి బాలాజీ మాట్లాడుతు తనపై నమ్మకం పెట్టుకుని ఇంతటి బాధ్యతలు అప ్పగించిన రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, వినియోగ దారుల హక్కులను కాపాడే విధంగా నేటి నుండి పనిచేస్తామని ఆయన స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగాల ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

**కావలి, జనవరి 26 ప్రభాతవార్త** భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహాత్మా గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు ఎంతో మంది త్యాగాలను మనం ప్రతి నిత్యం స్మరించుకోవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి ఎమ్మెల్యే కార్యాలయం వద్ద 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహాత్మా గాంధీజీ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. యువతకు గణతంత్ర దినోత్సవం గురించి అవగాహన కల్పించాలని కోరారు.వైసిపి నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకమరావు మృతదేహానికి నివాళులర్పించిన మాలేపాటి

**కావలి రూరల్, జనవరి 26 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం చౌదరిపాళెం గ్రామానికి చెందిన కారుమూడి అంకమరావు మృతి చెందడంతో శుక్రవారం ఆయన స్వగ్రామానికి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, చౌదరిపాళెం టిడిపి నేతలు గోరంట్ల రాంబాబు, పోకూరు రాంబాబు, సింగమనేని హరిబాబు, కారుమూడి వెంకటేశ్వర్లు, మండవ అంజయ్య, గణేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువల్ని అందరం కాపాడాలి

**కావలి, జనవరి 26 ప్రభాతవార్త** రాజ్యాంగ విలువల్ని అందరం కాపాడాలని, రాజ్యాంగంపై అందరికి అవగాహన కల్పించాలని కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తూ కావలి రెవెన్యూ డివిజన్ ప్రగతి నివేదికను సభ ముందుంచారు. అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందజేయడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సేవల్ని, సంక్షేమ పథకాల అమలు తీరుని ప్రశంసించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కొంతమంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీస్ వందనాన్ని స్వీకరించారు.

## కోర్టులో ఘనంగా గణతంత్ర వేడుకలు



**కోవూరు,జనవరి 26ప్రభాతవార్త :** కోవూరులోని సెషన్స్ కోర్టులో శుక్రవారం 75వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సెషన్స్ జడ్జి పి.చైతన్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ భారతదేశంలోని రాజ్యాంగం ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాల్లో కెల్లా ఎంతో గొప్పదని కొని యాడారు. ఈ సందర్భంగా వందేమాతరం గీతం ఆలపిం చారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంశీధర్‌రెడ్డి, స్టాలిన్‌బాబు, గాదిరాజు భాస్కర్‌రావు, మధుసూదన్‌రావు కె.వెంకురెడ్డి, జె.శేషమ్మ, సిహెచ్ శ్రీనివాసులురెడ్డి, శ్యామాచార్యులు, చెన్నయ్య, రవిరాజ, ఎంవీ రమణయ్య, సునీల్‌కుమార్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు



**కోవూరు,జనవరి 26ప్రభాతవార్త :** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పశు సంవర్థక శాఖ పరిధిలో పలు విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రత్యేక ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేయడం జరిగిందని రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ తెలిపారు. కోవూరులోని కొత్తూరు గ్రామంలో ఉన్న జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన జెండా వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ, పెయ్యదూడల ఉత్పత్తి పథకంలో జిల్లా వ్యాప్తంగా చొరవ చూపిన పశు సంవర్ధక శాఖకు సంబంధించిన వైద్యులకు, ఇతర ఉద్యోగులకు ఈ సందర్భంగా ప్రశంసా అవార్డులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సోమయ్య, డాక్టర్ వసంతరాయలు, తదితరులు ఉన్నారు.

అవార్డు గ్రహీతలు వీరే.. వింజమూరుకు చెందిన ఫశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె. రఘునాథ్, సీతారామపురంకు చెందిన పశు వైద్యులు డాక్టర్ వి. అనూష, పారవోలుకు చెందిన పశు వైద్యులు డాక్టర్ ఎస్. కిషోర్ కుమార్, కోదూరు పాడుకు చెందిన వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కె. రాజేశ్వరి, మానేగుంటపాడుకు చెందిన జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ గౌస్‌బాషా, జక్కపల్లి గూడూరు ఆర్‌బీకేకు చెందిన ఫశు సహాయకులు పి. సురేంద్ర, డీఎల్‌డీఏ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ పి. సంధ్య, ఆఫీస్ సబార్డ్‌నెంట్ వి. వెంకట మహేష్, గుడ్లూరువారిపాలెం గోపాలమిత్ర కె. సురేంద్రబాబులు ప్రశంసా అవార్డులు స్వీకరించారు.

## కోవూరుకు రిపబ్లిక్ డే అవార్డుల పంట



**కోవూరు,జనవరి 26ప్రభాతవార్త :** కోవూరు మండలానికి సంబంధించి వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు 7 మందికి 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా అవార్డులు స్వీకరించారు. కోవూరు ఎంపీడీవో శ్రీహరి , కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, పడుగుపాడు సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, మండల ఉద్యానవన శాఖ అధికారి విశాల్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కార్యాలయంలో సీనియర్ అ సిస్టెంట్ శ్రీకాంత్, కోవూరు బీసీ బాలికల వసతి గృహం సంక్షేమాధికారిణి నాగభూషణమ్మలు అవార్డులు స్వీకరించారు.

## డీబీసీడబ్ల్యూఓ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన వెంకటయ్య



**నెల్లూరు టౌన్, జనవరి 26, ప్రభాతవార్త** 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రమైన నెల్లూరులోని డీబీసీడబ్ల్యూఓ కార్యాలయంలో జిల్లా అధికారి వై.వెంకటయ్య త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ఎందరో మహానుభావులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఫలితంగా బ్రిటీషన వారి నుంచి భారతీయులకు స్వేచ్ఛ లభించి 1947ఆగష్టు 15న స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. ఆ తర్వాత రెండేళ్లకు పైగా కసరత్తులు చేసి అనేక దేశాల్లోని రాజ్యాంగ చట్టాలలో ఒక్కొక్క అంశాన్ని తీసుకొని అతి పెద్ద భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని 1950 జనవి 26వ తేదీన రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, అప్పటి నుంచి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నెల్లూరు టౌన్, జనవరి 26, ప్రభాతవార్త** నెల్లూరు వసంతోపు సెంటర్, జనహిత వాత్సల్య ఆశ్రమం ఆధ్వర్యంలో భారతీయ విద్యా వికాస్ స్కూల్ నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు అల్లూరి రామకృష్ణమరాజు జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరు సీతారామరాజు లాంటి మహనీయులు పుట్టిన పురిట గడ్డలో మనం జీవించడం గర్వకారణం అని, పోలీసు డిపార్టుమెంట్ ద్వారా మంచిగా ప్రజలకు సేవలందించే భాగ్యం, ప్రభుత్వం నుండి ప్రతిష్ఠాత్మక అవార్డులు రావడం ఇవ్వన్నీ నాకు తల్లిదండ్రులు నేర్పిన క్రమశిక్షణ, సాధన మంచి విద్యను అభ్యసించడం ద్వారానే సాధ్యమైందని, విద్య, ఉన్నతి స్థితికి తీసుకెళ్లందని జనహిత వాత్సల్య ఆశ్రమం నందు విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న ఆర్గనైజింగన సెక్రటరీ జీవీ సాంబశివరావుని అధ్యాపకులు, సిబ్బంది సేవలను కొనియాడారు. డాక్టర్ ఏపీ రవికుమార్ , జీవీఆర్‌ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్, యడ్ల నందకిషోర్, వైస్ ప్రెసిడెంట్ భగవద్గీత భవన్, చేజెర్ల సుధాకరరావు, ఏపీజీఇఫ్ జిల్లా చైర్మన్ బి.సుబ్బారావు, జయ భారత్ హాస్పిటల్స్ జనరల్ సెక్రటరీ డి.నగేష్‌రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మానవసేవయే మాధవసేవ టీం నిర్వాహకులు పరిమళ, విజయమ్మ, వాత్సల్య, సిబ్బంది మల్లిఖార్జున, గిరి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వసాయిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నెల్లూరు,జనవరి26 ప్రభాతవార్త-విద్య** నగరంలోని సా ్ధనిక మాగుంటలేఅవుట్‌లో గల విశ్వసాయి జూనియర్ కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘ నంగా నిర్వహించారు. విశ్వసాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొని జాతీయజెండాను ఎగురవేశారు. స్వతంత్ర సమరమో ధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అ ర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 1947ఆగస్టు 28న అంబేద్కర్ రాజ్యాంగ మూసాయి దాను ప్రవేశపెట్టారని, అయితే దానిని 1950 జనవరి 26నుండి అమలుచేయటం జరిగిందన్నారు. పోరాట యోదుల త్యాగాల వలన మని స్వాతంత్రం లభించింద ని, వారి ఆశయసాధనకు యువత కృషిచేయ్యాలన్నారు. అలాగే డాక్టర్ విశ్వసాయి ఎస్‌ఆర్‌కే పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా డైరెక్టర్ కృష్ణమోహన్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీరాములు, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## విజయాడెయిరీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నెల్లూరు,జనవరి26 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక వెంకటేశ్వరపురంలోని విజయాడెయిరీలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డిరంగారెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలోని అందరికి ఒకే రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26 గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవటం ఆనవాయితీగా వస్తుందన్నారు. డెయిరీ ఎండి కృష్ణమోహన్ మాట్లాడుతు సంస్థ మనుగడ కోసం అందరూ కష్టపడి పనిచేయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో డెయిరీ పాలకమండలి సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణి



**కలువాయి జనవరి 26 ప్రభాతవార్త** మండలంలోని మాదన్నగారిపల్లి ప్రాథమిక పాఠశాల ఎస్‌టి నందు మండల వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నోటిబుక్స్ పెన్నులు తదితర విద్యాసామాగ్రిని సుమారు 30 మంది విద్యా ర్థులకు శుక్రవారం అందజేశారు. ఈకార్యక్రమం లో పాల్గొన్న వాసవి క్లబ్ మండలాద్యక్షులు సోమిశెట్టి మహేష్ ,ట్రెజరర్ ఆత్మకూరు వెంకట హరీష్‌లు మాట్లాడుతు 75 వ ఘణతంత్రం పురస్కరించుకొని పాఠశాలలో జరుగుతున్న వేడుకలలో పాల్గొని విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేయడం జరిగిందని తెలిపారు.మండల వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంధ సేవా కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఈకార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించినన జెండా ఆవిష్క రణ కార్యక్రమానికి వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీసాయి నర్సింగ్ ఆఫ్ స్కూల్‌లో రిపబ్లిక్‌డే దినోత్సవ వేడుకలు



**జలదంకి, జనవరి26,ప్రభాతవార్తః** దేశ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జలదంకి మండలం జమ్మలపాళెం శ్రీసాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌కళాశాలలో శుక్రవారం ఘనంగ జరువుకున్నారు. ఈసందర్భంగ జాతీయ జండాను ఎగురవేశారు.కళాశాల కరస్పాండెంట్ దశరదరామిరెడ్డి,కావలిజవహర్‌భారతి కళాశాల విశ్రాంత అధ్యాపకుడు పోతురాజులు తివర్ణ పతాకానికి వందనం చేసిన అనంతరం రిపబ్లిక్‌డే విశిష్టతను గూర్చి వివరించారు.శుభాకంక్షలు తెలియజేశారు.రాజ్యాంగ రూపకర్తల ఆశయాలను నెరవేర్చాల్సిన భాద్యత అందరిపై వుందని పిలువునిచ్చారు.ఆత్మగౌరవంతో ఆనందంగ సమానత్వంతో జీవించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశ ఉన్నతికి పాటుపడదామని అన్నారు.అనంతరం స్వీట్లుపంచిపెట్టారు.మూడురంగుల జండాలతో కళాశాల ప్రాంగణాన్ని అందంగ తీర్చిదిద్ది చూపరులను ఆకట్టుకునేలా చేసి అందరి ప్రశంశలందుకున్నా రు.ఈకార్యక్రమంలో విద్యార్దినీలు పాల్గొన్నారు.

## కలెక్టర్ నుండి ప్రశంసా పత్రాలు అందుకున్న కార్పొరేషన్ అధికారులు

**నెల్లూరు కార్పొరేషన్,జనవరి26,ప్రభాతవార్త** 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు నగరపాలక సంస్థలో విశిష్ట సేవలందించిన వివిధ విభాగాల అధికారులకు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ చేతుల మీదుగా ప్రతిభా ప్రశంసా పత్రం ప్రధానం చేశారు.స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్.శర్మద,సిటీ ప్లానర్ దేవీకుమారి,ఇంజనీరింగ్ ఏ.ఈ .కె.సుధేష్ణ,ఆరోగ్యశాఖాధికారి పి.వెంకట రమణ,ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ ఎస్.మాధవిలు ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు.

## వీపీఆర్ విద్యాసంస్థలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**నెల్లూరు రూరల్, జనవరి 26, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ పరిధిలోని కనపర్తిపాడు వీపీఆర్ విద్యా పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె విద్యార్థుల మధ్య 75వ గణతంత్ర దినోత్సవ వేడు కలు జరుపుకోవడం ఆనందదాయకమని హర్షం వ్యక్తం చేశారు. దేశ ఖ్యాతిని ఇనుమడింప చేయడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులు విద్యతో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరో హించాలని ఆమె ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి రూరల్ సర్కిల్ నూతన సిఐగా నాగభూషణం



**కావలి, జనవరి 26 ప్రభాతవార్త** కావలి రూరల్ నూతన సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా జి.నాగభూషణం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కావలి రూరల్ సర్కిల్ పరిధిలోని బిట్రగుంట, దగదర్తి, అల్లూరు పోలీస్ స్టేషన్లకు ఆయన సిఐగా వ్యవ హరిస్తారు. ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తానని నూతన సిఐ నాగభూషణం తెలిపారు.

## 27 మందికి కుట్టుమిషన్లు అందజేసిన ఎమ్మెల్యే



**కావలి, జనవరి 26 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యాలయంలో శుక్రవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా 27 మందికి కుట్టుమిషన్లు అందజేశారు. రిపబ్లిక్‌డేని పురస్కరించుకుని పెన్షనర్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 27 మంది మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య, కార్యదర్శి బి.కె.సాయిరాంసింగ్, ఉపాధ్యక్షుడు రవికుమార్, కోశాధికారి ఏకూరు వెంకయ్య, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## వెంగారెడ్డిపాళెం ఘనంగా 75 వ ఘనతంత్ర వేడుకలు



**సంగం జనవరి 26 ప్రభాతవార్త** సంగం మండలంలోని వెంగారెడ్డిపాళెం గ్రామంలో 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు జనవరి 26 అంటే రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాదనలో ముందుకు వెళ్లాలని సూచించారు ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి లక్ష్మీ లావణ్య, సచివాలయం సిబ్బంది శివశంకర్‌రెడ్డి, మహేంద్ర, స్వరూప, ఆరీఫ్, ఎంపిపి స్కూల్ సిబ్బంది, హెచ్.ఎం ఈశ్వరయ్య,రోజా రమణి, అంగన్‌వాడీ సిబ్బంది సుగుణమ్మ, ఉమామహేశ్వరీ, వాలింటరీలు ప్రదీప్, శరవణ్, హేమలత, కళ్యాణ్, భవ్య,పవిత్ర ,పాఠశాల విద్యార్దులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కందుకూరు,జనవరి26,ప్రభాతవార్త** కందుకూరు పురపాలక సంఘంలోఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ రెండు శతాబ్దాలకు పైగా బ్రిటీష్‌వారి చెరలో మగ్గిన మనకు ఎందరో మహానుభావుల త్యాగఫలంతో ఆగస్టు 15,1947లో స్వాతంత్ర్యం సిద్ధించింది.బ్రిటీష్ వారు అందించిన చట్టంను పక్కన పెట్టి సొంతంగా భారత్‌కు ప్రత్యేక రాజ్యాంగం తీసుకొచ్చారు.అదే డాక్టర్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం సర్వసత్తాక,సామ్యవాద,లౌకిక, ప్రజాస్వామ్య,గణతంత్ర రాజ్యాంగం అవతరించిన రోజు జనవరి 26,1950.ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ సేచ్చ,సమానత్వం,లౌకికతత్వం,న్యాయాన్ని పూర్తిస్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది.ప్రతి పౌరుడు తన హక్కులను ఉపయోగించుకుంటూ,బాధ్యతలను విస్మరించకుండా దేశసేవకు,దేశాభివృద్ధికి పాటుపడాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు తెలియజేశారు.

## పంటపాలెం ప్రాధమికోన్నత పాఠశాలలో సరస్వతిదేవి విగ్రహ ఏర్పాటుకు కృషి



**ముత్తుకూరు,జనవరి26,ప్రభాతవార్త** పంటపాలెం పంచాయతీలోని ప్రాధమికోన్నత పాఠశాలలో విశ్రాంతి ఉపాధ్యాయుడు పిడతల సుబ్రహ్మణ్యం ఆయన చేతులమీదుగా త్వరలో సరస్వతిదేవి విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని పంటపాలెం సర్పంచ్ ఆలపాక శీనయ్య అన్నారు.శుక్రవారం పంటపాలెం పంచాయతీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ చదువు అనేది మానవజీవింతలో చాలా ముఖ్యమైందని,చిన్నతనం నుండి కష్టపడి చదువుకుంటే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని,మేము చదివే రోజుల్లో బుక్స్,పలకలు అన్ని కొనుగోలుచేసే వారిమని,ఇప్పటి పిల్లలకు ప్రభుత్వం అన్ని ఉచితంగాఅందిస్తుందన్నారు.జగన్మోహన్‌రెడ్డి నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధిచేశారని ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వపాఠశాలలు ఉన్నాయన్నారు,పోటీతత్వం అలవరుచుకుని ఉన్నతస్థాయికి వెళ్లినప్పుడు చదువు విలువ తెలుస్తుందని ఆయన అన్నారు.కంపెనీల యాజమాన్యం,స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.పాఠశాల అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.విశ్రాంతి ఉపాధ్యాయుడు సరస్వతిదేవి విగ్రహం ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆదాని గ్రూప్ యూనిట్1 హెడ్ ప్రభాకర్,వారి యాజమాన్యం,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.